క్రీడలతో క్రమశిక్షణ, మానసికోల్లాసం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 4 : క్రీడాలు క్రమశిక్షణతోపాటు మానసికోల్లాసాన్ని ఇస్తాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో పదో తెలంగాణ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2024 పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు పాలమూరు వేదిక కావడం గర్వకారణమన్నారు. జిల్లాలో ఇండోర్ స్టేడియం ఉండడం వల్ల రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ టోర్నమెంట్ పోటీలు నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, లక్ష్మణ్ యాదవ్, శ్యాంసుదర్‌గౌడ్ పాల్గొన్నారు.

మొక్కలే మానవాళికి జీవనాధారం

పాలమూరు, జూలై 4 : మొక్కలే మానవాళికి జీవనాధారమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కనీసం పది మొక్కలు నాటాలన్నారు. అదేవిధంగా తల్లి పేరుతో మొక్కను నాటి సంరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ రాణి, అంజద్, లక్ష్మణ్‌నాయక్, తిరుమల వెంకటేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి చేస్తే ప్రజల గుండెల్లో స్థానం

జెడ్పీటీసీలను సన్మానించిన జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్, ఎమ్మెల్యే శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట, జూలై 4: ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ప్రజల మన్ననలు అందుకోవడం ముఖ్యమని, మంచి చేస్తే వారికి ఎల్లప్పుడూ గుర్తుంటామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పట్టణంలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్ అధ్యక్షతన జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీహరి, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించగా, జెడ్పీటీసీలు సమస్యలు విన్నవించారు. ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు లేరని జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ తెలుపగా, నర్వ మండలానికి అంబులెన్స్ కావాలని నర్వ జెడ్పీటీసీ జ్యోతి కోరారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ.. పదవీకాలం ముగిసిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు రానున్న రోజుల్లో మరింత సేవాభావంతో పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్ మాట్లాడుతూ ఐదేండ్లపాటు తమకు సహకరించిన అధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెడ్పీటీసీలను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ, జెడ్పీటీసీలు జ్యోతి, వెంకటయ్య, అశోక్‌గౌడ్, అంజలి, రఘుపతిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న మండల బీఆర్‌ఎస్ శ్రేణులు

మూసాపేట(అడ్డాకుల), జూలై 4: పేదల పెన్నిధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలం పెద్దమునగల్‌చేడ్ గ్రామంలో ఆ యాగ్రామాలకు చెందిన బీ ఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి గురువారం జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డితో పాటు, ఆయన సతీమణిని మాజీ సర్పంచ్ నల్లమద్ది విజయలక్ష్మిని వారి ఇంటివద్ద గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా ఆయాగ్రామాల వారు మాట్లాడు తూ పేదలకు ఎంతోమందికి ఆర్థిక సహాయం చేశారని గుర్తు చేశారు.

అనంతరం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఎత్తిపోతల ద్వారా పెద్దవాగుకు, అడ్డాకుల చెరువుకు, కందూరు, గుడిబండ, పొన్నకల్, రాచాల తదితర గ్రామాలకు సాగునీరు అందిందని, పచ్చని పంటలు పండించుకున్నామని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. చేసిన మంచి సేవలను ప్రజలకు గుర్తుపెట్టుకుంటారని అన్నారు.

ఎస్‌బీఐ మేనేజర్‌గా రవినాయక్

రవినాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవాబ్‌పేట, జూలై 4 : ఎస్‌బీఐ మేనేజర్‌గా రవినాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ మేనేజర్‌గా పని చేసిన దినేశ్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లడంతో మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీ బ్రాంచ్‌లో పనిచేస్తున్న రవినాయక్ నవాబ్‌పేటకు వచ్చారు. అనంతరం ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు చిరంజీవినాయక్, సిద్ధు, వివిధ గ్రామాల రైతులు, ఖాతాదారులు మేనేజర్‌ను సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 4 : తెలంగాణ రైతాంగ తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన మహనీయుడు కొమురయ్య అని కొనియాడారు. వరంగల్ జిల్లాలో సాధారణ కుటుంబంలో జన్మించి తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆద్యుడయ్యార ని, ఆయన పోరాటం నేటి తరాని కి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, షెడ్యూల్డ్ కులాల సంక్షేమశాఖ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో శంకర్, కురువ సంఘం అధ్యక్షుడు నర్సింహులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 4: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆజ్యంపోసిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని మున్సిపాలిటీ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపాలిటీలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి: కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 4 : ధరణి పోర్టల్, భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టరేట్ నుంచి తాసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, ఆర్డీవో నవీన్ పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

ధన్వాడ, జూలై 4 : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కల్యాణి, నందిని బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారని పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ జీహెచ్‌ఎం రమేశ్, మాజీ సర్పంచ్ చిట్టెం అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, ఉమేశ్‌కుమార్, మాధవి విద్యార్థులను అభినందించారు.

మైనర్ బాలికతో వివాహం : వ్యక్తిపై కేసు నమోదు

మహ్మదాబాద్, జూలై 4: మైనర్ బాలికను వివాహం చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. గండీడ్ మండలం వెన్నాచేడ్‌కు చెందిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను గత నెల వివాహం చేసుకున్నాడు. చైల్డ్ వెల్ఫేర్ అధికారి బండారి రాధిక ఫిర్యాదు మేరకు బాల్య వివాహం చేసుకున్న వ్యక్తి, అతడి కుటుంబ సభ్యులపై, వివాహానికి సహకరించిన వ్యక్తులపై చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిడ్జిల్, జూలై 4: మిడ్జిల్ శివారులోని దుందుభీ వాగు నుంచి గురువారం ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై జయప్రసాద్ తెలిపారు. అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టుబడిన నిందితుడు

బాలానగర్, జూలై 4 : బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన ఓ చోరీ కేసులో నిందితుడిని గురువారం పట్టుకున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని మామిడిగుట్టతండాకు చెందిన శరత్ 2018లో బాలానగర్‌లో కటిక రవీందర్ ఇంట్లోని బీరువాలో తులం బంగారు కమ్మలు, 30తులాల వెండి గొలుసులు, మరో 10తులాల వెండి సామగ్రి, రూ.6వేల నగదును ఎత్తుకెళ్లాడు. అప్పట్లో కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులకు గురువారం బాలానగర్ చెక్‌పోస్టు వద్ద అనుమానాస్పద స్థితిలో నిందితుడు పట్టుబడ్డాడు. విచారణ చేసి నగలు, నగదును స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

యువతకు స్ఫూర్తి వివేకానంద

మరికల్, జూలై 4: స్వామి వివేకనంద యువతకు స్ఫూర్తి అని యువక మండలి అధ్యక్షుడు రవి కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యువక మండలి బవనంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాములు, కృష్ణయ్య, రాజేశ్, ఆంజనేయులు, మల్లేశ్, సూర్యప్రకాశ్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాసలు, వీరన్న, రవి, నారాయణ, గోపాల్ పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

నారాయణపేట, జూలై 4 : నారాయణపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు వాహనాలను శుక్రవారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ గురువా రం ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఆటోకు రూ.5వేలు, బైక్‌కు రూ.2వేలు దరావత్తు చెల్లించాలని తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

మిడ్జిల్, జూలై 4 : విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని డాక్టర్ సౌజన్య తెలిపారు. గురువారం మండలంలోని వస్పులలో ప్రభుత్వ వసతిగృహంలో 120 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

జడ్చర్ల టౌన్, జూలై 4: తాసీల్దార్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ తాసీల్దార్ రాజీవ్‌రెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 92 మందికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం, అశోక్, మినాజొద్దీన్, ఆనంద్, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద ఎస్సైగా రాజు

దామరగిద్ద, జూలై 4 : దామరగిద్ద ఎస్సైగా రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పనిచేసిన అనిత బదిలీపై వెళ్లారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

కళాశాల తరగతులను బైకాట్ చేయిస్తున్న విద్యార్థి నాయకులు

పాలమూరు, జూలై 4 : నీట్ పరీక్షల్లో అవకతవకలు జరగడంపై జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద గురువారం ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, ఎన్‌ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వి ద్యాసంస్థలను బంద్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ప్రశాంత్, రాజు, రమేశ్, సీతారాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరీక్ష సరిగా నిర్వహించకుండా లక్షలాది మంది జీవితాలతో చెలగాటమాడడం సరికాదని అన్నారు. పార్లమెంట్‌లో నీట్‌ను రద్దు చేస్తున్నట్లు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిలా అధ్యక్షుడు భరత్, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు అవేజ్, ఏఐఎస్‌ఎఫ్ అధ్యక్షుడు లక్ష్మణ్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జూలై 4: నీట్ విద్యార్థుల సమస్యలపై ప్రధాని మోదీ స్పందించకపోవడంతో గురువారం విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినట్లు పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, జూలై 4: నీట్, నెట్ పేపర్ల లీకులకు నిరసనగా జిల్లా కేంద్రంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి బైకాట్ చేయించారు.

ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు ఎగ్జామ్స్ నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో సంస్థ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ లీకేజీలకు పాల్పడుతున్నదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కృష్ణ, రాజు, సురేశ్, పవన్, మహేశ్, లక్ష్మణ్, సలీం పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

ఊట్కూర్, జూలై 4 : ఎన్‌టీఏ సంస్థను రద్దుచేసి నీట్, నెట్ పరీక్ష లీకేజీ దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు పరశురాం, నరేందర్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల పిలుపు మేరకు గురువారం పులిమామిడి, జక్లేర్, బిజ్వారం గ్రామాల్లో విద్యాసంస్థల బంద్ పాటించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సమీర్, గణేశ్, రాకేశ్, మల్లేశ్, నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, జూలై 4 : నీట్ అవకతవకలపై విచారణ జరిపించాలని ఎన్‌ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు శ్రీశైలం, సల్మాన్, నరేశ్, ప్రశాంత్, మహేశ్, గణేశ్, సాయి, శ్రీకాంత్ ఉన్నారు.

మాగనూరు మండలంలో..

మాగనూరు, జూలై 4 : మండలంలో ఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయూమ్, నరసింహ, మహేశ్, అమ్రేశ్, అనిల్, ఆకాశ్, సూర్య, ప్రకాశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో మండలంలో..

మహ్మదాబాద్, జూలై 4 : నీట్‌లో అవకతవకలపై మండల వ్యాప్తంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విద్యాసంస్థలను బంద్ చేయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

- కడచూపునకు నోచుకోని భార్య

నారాయణపేట, జులై 4 : మక్తల్ పట్టణానికి చెందిన భీమమ్మకు పుట్టుక నుండి 90శాతం కంటి చూపు లేదు. అయినా పట్టుదలతో విద్యను అభ్యసించింది. వికలాంగుల కోటాలో కలెక్టర్ ద్వారా మున్సిపాలిటీలో బోర్‌వెల్ ఆపరేటర్‌గా నియమితురాలైంది. పూర్తి స్థాయిలో కండ్లు కనిపించకపోవడంతో డిప్యూటేషన్‌పై మున్సిపల్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ, స్థానిక హజీఖాన్‌పేట వీధిలో అద్దెకు ఉంటున్నారు. మూడేండ్ల కిందట మక్తల్ మండలం పర్మాన్‌రెడ్డికి చెందిన నర్సిరెడ్డిని ఇల్లరికం ఒప్పందంతో పెళ్ళి చేసుకున్నది. ఈయన ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి రెండేండ్ల బాబు ఉన్నాడు. ఇదిలా ఉండగా, గురువారం సాయంత్రం ఇంటి పక్కన ఉన్న వెంకటేశ్ అనే బాలుడితో కలిసి నర్సిరెడ్డి ద్విచక్రవాహనంపై గొడుగుగేరి వీధి నుంచి మెయిన్ రోడ్ మీదుగా వెళ్తుండగా అదే సమయంలో సుభాష్ రోడ్ నుంచి బస్టాండ్ వైపునకు వెళ్తున్న టిప్పర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో నర్సిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, వెంకటేశ్ చెయి విరిగి దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కంటి చూపుతో ఒకవైపు అష్టకష్టాలు పడుతున్న ఆమెకు కట్టుకున్న భర్త రోడ్డు ప్రమాదంలో మరణించాడని తెలుసుకొని బోరున విలపిస్తున్న దృశ్యం అందరినీ కలిసి వేసింది.

మున్సిపల్ సిబ్బంది పరామర్శ..

భీమమ్మ భర్త నర్సిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న మున్సిపల్ ఉద్యోగులు ఆమె ఇంటికి వెళ్లి ఓదార్చారు.

పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

పాలమూరు, జూలై 4 : పాలమూరు విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న మహ్మద్‌గౌడ్ మొహద్దీన్ ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ పట్టా 2018లో అడ్మిషన్ పొంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో ఏ నోవెల్ టెక్నీక్యూఫర్ టెం పోరల్ ఫ్రీక్వెంట్ ఐటమ్సెట్ మైనింగ్ అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేసి పట్టాను పొందారు. ఈయన చేసిన పరిశోధనలు పలుఅంతర్జాతీయ, జాతీయ జనరల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం పీయూలో రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం లో పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్ ఉన్నారు.

'గృహజ్యోతి' కోసం మళ్లీ దరఖాస్తులు

దేవరకద్ర, జూలై 4: ప్రజాపాలనలో భాగంగా ఉచిత కరెంట్ కోసం గృహజ్యోతి పథకానికి గతంలో అధికారులకు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ కరెంట్ బిలుల్లు జీరో రావడంలేదు. దీంతో అర్హులైన వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దీంతో ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు నిత్యంకార్యాలయానికి భారీగా తరలివస్తున్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో ఇప్పటివరకు దాదాపు 1,020 దరఖాస్తులు అందాయని తెలిపారు.

దరఖాస్తుల వెల్లువ

భూత్పూర్, జూలై 4: ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు మరోసారి తీసుకుంటున్నారు. గత దరఖాస్తుల్లో వివరాలు సక్రమంగా లేనందున ప్రజలకు ఈ అవకాశం కల్పించామని ఎంపీవో శ్రీదేవిని తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

- డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ

మాగనూరు, జూలై 4 : చట్టాలపై ప్రతి విద్యార్థినీ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ ర్యాగింగ్ నేరమని, మానసిక హాని కలిగించేలా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. ర్యాగింగ్ చేసినా లేదా చేసేవారికి సహకరించినా ఇద్దరికీ సమానమైన శిక్ష ఉంటుందన్నారు. కులం, మతం పేరిట వివక్ష చూపినా ర్యాగింగ్ కిందికే వస్తుందని చెప్పారు. ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్ నాశనమవుతుందన్నారు. విద్యార్థినులకు ఇబ్బందులకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1800 180 522 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

ధన్వాడ, జూలై 4: మండలంలోని మందిపల్లిలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు భరతసింహారెడ్డి అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీని నిలిపి వేయాలని గ్రామస్తులు గురువారం ఎంపీడీవో సాయిప్రకాశ్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి తాగునీరు అందించే పైప్‌లైన్‌పై అక్రమంగా నిర్మాణం చేస్తున్నారన్నారు. అలాగే గ్రామ పంచాయతీ స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డితో వాగ్వాదానికి దిగారు. ఎంపీవో స్పందించి డీపీవోతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణారెడ్డి, నర్సింహులు, లక్ష్మారెడ్డి, తిమ్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

మొక్కజొన్న@రూ.2,259

జడ్చర్ల, జూలై 4 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో గురువారం మొక్కజొన్నకు అత్యధికంగా క్వింటా రూ.2,259 ధర పలికింది. 39క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,259 ధర పలికింది. అదేవిధంగా 110క్వింటాళ్ల ఆముదాలు అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.5,787 ధర పలికింది. 10క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.3,101, రెండు క్వింటాళ్ల కానుగ పలుకు అమ్మకానికి రాగా, క్వింటాకు రూ.4,537ధర పలికింది.

సింగరేణి ప్రైవేటీకరణకే బొగ్గుగనుల వేలం

దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాలనరసింహ

మహబూబ్‌నగర్, జూలై 4 : నల్ల బంగారు ఘని సింగరేణిని ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే కేంద్రంలోని బీజేపీ బొగ్గు గనుల వేలానికి పూనుకున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనరసింహ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. తెలంగాణ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందరర్భంగా బాలనరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని సహజ సంపదను ఆదానీ, అంబానీ వంటి కొద్దిమంది ఆర్థిక కుబేరులకు దోచి పెడుతున్నదని మండిపడ్డారు. వేలం పాటను రద్దుచేసి సింగరేణికే బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలన్నారు. కేంద్ర శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, నాయకులు రాము, అల్వాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

8న ఐటీఐలో అప్రెంటీస్ మేళా

పాలమూరు, జూలై 4 : మహబూబ్‌నగర్‌లోని ఐటీఐ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు జాతీయ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శాంతయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతి నుంచి ఇంటర్, డిప్లొమా, గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ఈ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డు, ఫొటోలతో హాజరుకావాలని సూచించారు. 20 కంపెనీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు http// apprenticeshipindia.gov.inను సంప్రదించాలని కోరారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

పాలమూరు, జూలై 4 : మహబూబ్‌నగర్‌లోని మెట్టుగడ్డ ఐటీఐ కళాశాలలో రెండో విడుత ఐటీఐ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శాంతయ్య తెలిపారు. నేషనల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సులకు ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 4 నుంచి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో www.iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. మెకానిక్ డీజిల్, వెల్డర్, వుడ్‌వర్క్ టెక్నీషియన్, సీవింగ్ టెక్నాలజీ, కోపా కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నాయన్నారు. ఆధార్‌కార్డు, ఎస్‌ఎస్‌సీ మెమోలో పుట్టినతేదీ ఒకేలా ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి..

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 4 : విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో(షె.కు|షె.తె) అనధికార సభ్యులుగా చేరేందుకు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్డీవో నవీన్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తులను తాసీల్దార్ కార్యాలయం లో దాఖాలు చేయాలని కోరారు.

కేర్ టేకర్, ఏఎన్ఎం పోస్టులకు..

ధన్వాడ, జూలై 4: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పనిచేసేందుకు కేర్ టేకర్, ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి అంజలీదేవి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కేర్ టేకర్‌కు డీఎడ్, బీఈడీతో పాటు డిగ్రీ ఉండాలని, ఏఎన్ఎంకు ఇంటర్‌తో పాటు ఏఎన్ఎం శిక్షణ పొంది ఉండాలని తెలిపారు. దరఖాస్తులను 9వ తేదీ వరకు ఎంఈవో కార్యాలయంలో అందించాలని సూచించారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

ఊట్కూర్‌లో అరెస్టు చేసిన బీజేవైఎం నాయకులు

ఊట్కూర్, జూలై 4: మెగా డీఎస్సీని ప్రకటించి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి పోలీసులు బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఆశప్ప, రమేశ్, మహేశ్, తారాకృష్ణ ఉన్నారు.

అక్రమంగా నిల్వచేసిన డీజిల్ పట్టివేత

ఊట్కూర్, జూలై 4 : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన డీజిల్‌ను గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. హెడ్‌కానిస్టేబుల్ రమేశ్ కథనం ప్రకారం.. నాగిరెడ్డిపల్లి వెంకట్‌రెడ్డి, విశ్వనాథ్ అనుమతి లేకుండా డీజిల్ విక్రయిస్తున్నా డు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు 9ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వఉంచిన 1,420లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు

మూసాపేట, జూలై 4: ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండడంతో మూసాపేట మండల ప్రత్యేకాధికారిగా గురువారం జిల్లా మత్స్యశాఖ అధికారి రాధరోహిణి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కృష్ణయ్య పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), జూలై 4: ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండడంతో జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణ అడ్డాకుల మండల ప్రత్యేకాధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, జూలై 4: మండల ప్రత్యేకాధికారిగా డీఏవో వెంకటేష్ బాధ్యతలు తీసుకున్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు.